# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



ఆదివారం 07
ఏప్రిల్ ,2024,పేజీలు 08




## అర్హులైన ప్రతీ ఒక్కరు ఈ నెల 14 లోగా ఓటరుగా నమోదు చేసుకోవాలి

● జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**అదిలాబాద్ ఏప్రిల్ 06 సూర్య మేజర్ న్యూస్,**

18 సంవత్సారాలు నిండిన ప్రతీ ఒక్కరు ఈ నెల 14వ తేది లోగా ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా,అన్నారు స్వీప్ కార్యక్రమం లో భాగంగా శనవారం ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి జిల్లా పరిషత్ సమావేశం మందిరం వరకు నిర్వహించిన ర్యాలీ లో జిల్లా పాలనాధికారి రాజర్షి షా పాల్గొని కాగడాను వెలిగించి ర్యాలీ ని ప్రారంభించారు.అనంతరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో స్వీప్ కార్యక్రమములో భాగంగా ఏర్పాటు చేసిన ఓటర్ అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఈ నెల 14వ తేది వరకు ఓటరుగా నమోదు కు అవకాశం ఉన్నందున అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు.ఏప్రిల్ 1వ తేది వరకు 18 సంవత్సరాలు నిండిన యువతి యువకుల ఫారం నం-6 నింపి సంబంధిత బూత్ లెవెల్ అధికారులకు కొత్తగా ఓటర్ నమోదు కొరకు ఇవ్వాల్సిందిగా కోరారు. అంతేకాకుండా ఆన్లైన్ దరఖాస్తు యాప్ లో తమ తమ ఆధార్ కార్డు లేదా ఎస్ ఎస్ సి మార్కు మెమో ఆధారంగా కొత్త ఓటర్ల కొరకు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ తేదీ 13/05/2024 రోజున జరగబోవు పార్లమెంట్ ఎన్నికలలో తప్పకుండా పాల్గొని తమ ఓటును తమ కుటుంబ సభ్యులు ఓటును వినియోగంచుకోవాలని తెలిపారు.అనంతరం సమావేశం లో పాల్గొన్న వారితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవి, డీఎస్పీ , దివైఎస్ఒ ,డిఎం అండ్ హెచ్ ఓ రిమ్స్ న్స్ డైరెక్టర్ ,డి డబ్ల్యూ ఓ,ఆర్ డి ఓ , మున్సిపల్ కమిషనర్ అర్బన్ రూరల్ తాసిల్దార్లు ,మావల మండల్ అధికారులు , అంగన్వాడీలు ఆశ వర్కర్లు, మేడికోస్, పిడి మెప్మా , ఆర్పిఎస్ .లు ఆర్ పి ఎస్ లు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మెంబర్లు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు .

## కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) సరఫరాను వేగవంతం చేయాలి

### - నిబంధనలు పాటించని మిల్లర్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది -జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్






**నిర్మల్ ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్**

కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) సరఫరాను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లు, రెవెన్యూ, పౌర సరఫరాల శాఖల అధికారులతో సిఎంఆర్ సరఫరా, లక్ష్యలు తదితర అంశాల పై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కస్టమ్ మిల్లింగ్ రైస్ 2023-24 సంవత్సరం సిఎంఆర్ లక్ష్యాలను వేగవంతంగా చేయాలని సంబంధిత మిల్లర్లను ఆదేశించారు. నిరంతరం మిల్లింగ్ చేయాలని, ఈ నెల 10 లోపు పూర్తీ చేయాలనీ సూచించారు. నిబంధనలు పాటించని మిల్లర్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మిల్లుల వారీగా మిల్లింగ్, ధాన్యం నిల్వల పై రిపోర్టులను అందజేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మిలర్ల వారిగా లక్ష్యం, పూర్తిచేసిన సీఎంఆర్ సరఫరా, పెండింగ్ పై చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీ ఓలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, డీఎస్ఓ నంధిత, డిఎం సివిల్ సప్లైయి శ్రీకళ, తహసీల్దార్లు, అధికారులు, మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన

⇔ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 6 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ ఆదేశాల మేరకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి లతో కలిసి పాఠశాలలను మౌలిక వసతుల కల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 685 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, వేసవి సెలవులు ముగిసి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యేలోగా






ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు కల్పన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలలో తరగతి గదులు, విద్యుదీకరణ పనులు, మూత్రశాలల మరమ్మత్తులు, మూత్రశాలలకు నీటి సరఫరా సౌకర్యం కల్పించి వినియోగంలోకి తీసుకురావడం, త్రాగునీటి సౌకర్యం, తరగతి గదులలో మరమ్మత్తులు, పైకప్పు, గోడలు, తలుపులు, కిటికీలు ఇతరత్రా మరమ్మత్తు పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. బాలికల కొరకు ప్రత్యేకంగా మూత్రశాలల నిర్మాణం పనులు చేపట్టాలని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు, గ్రామ సమాఖ్య సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో పనులు చేపట్టి పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని, వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలో మండల స్థాయి అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, మండలంలోని గ్రామ సమాఖ్య సభ్యులు సమావేశం ఏర్పాటు చేసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు విద్యా సంవత్సరం ప్రారంభంలోగా ఏకరూప దుస్తులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాఠశాలలలో మరమ్మత్తు పనులపై అంచనా ప్రతిపాదనలు రూపొందిస్తున్నారని, కమిటీల సభ్యులు సహకరించాలని తెలిపారు. పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య, హాజరు శాతం పెంచే విధంగా కమిటీ సభ్యులు కృషి చేయాలని, వేసవి ఉష్ణోగ్రత అధికంగా ఉన్న దృష్ట్యా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, త్రాగునీటి ఎద్దడి సమస్య నియంత్రణకు సహకరించాలని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కొనసాగుతున్న పనులలో ఉపాధి కూలీల హాజరు శాతం పెంచేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, ఉపాధి హామీ పథకం పని ప్రదేశాలలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీడ కోసం షామియానా, త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, విద్యాశాఖ అధికారులు, జిల్లా, మండల సమాఖ్య సభ్యులు, సెర్ఫ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే లోక్‌సభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- ప్రతిఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**- ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య పంతాటి**



**జైనూర్ ఏప్రిల్ 06 సూర్య మేజర్ న్యూస్**

కుమురంబీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కె. సురేష్ కుమార్ ఐపీస్ అదేశాల మేరకు ఆసిఫాబాద్ డిఎస్పీ సదయ్య పంతాటి అద్వర్యంలో జైనూర్ మండలంలోని దుబ్బగూడ,పోచంలొద్ది,ఉషేగామ్ మరియు జంగామ్ గ్రామాలలో సిఆర్పిఫ్ కేంద్రబలగాలలు సందర్శించి మన తెలంగాణలో మే 13 తేదీన జరగబోయే లోక్ సభ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అల్లర్లు లేకుండా జరుపుకోవాలని,ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును



వినియోగించుకోవాలి,ఆసిఫాబాద్ డిఎస్పి సదయ్య పేర్కొన్నారు.ఉదయం 6 గంటలు జైనూర్ మండలంలోని దుబ్బగూడా, పోచంలొద్ది, ఉషేగామ్ మరియు జంగామ్ గ్రామాలలో జైనూర్ సిఐ అంజయ్య మరియు సిఆర్పిఎఫ్ ఎసి రాకేష్ కుమార్ , జైనూర్ ఎస్సై సందీప్ కుమార్ మరియు సిఆర్పిఎఫ్ కేంద్ర బలగాలతో సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయ లోక్‌సభ ఎన్నికను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి అని,ఎలాంటి అవాంఛనీయమైనా సంఘటలకు జరగకుండా ఉండాలి అని అన్నారు. ప్రతిఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి, ప్రచారం సమయంలో ఎలాంటి గ్రూప్ తగాదాలు , గొడవలు , అల్లరులు పెట్టుకోవద్దు అని సూచించారు, ఎలక్షన్ రోజు ఎలాంటి ప్రచారాలు నిర్వహించకుండా తమ అమూల్యమైన ఓటును వినియోగించుకోవాలి అని అన్నారు,అనంతరం డీఎస్పీ సదయ్య అద్వైర్యం లో జంగామ్ గ్రామంలో జైనూర్ సిఐ అంజయ్య , సీఆర్పీఎఫ్ ఎసి రాకేష్ కుమార్ , జైనూర్ ఎస్ఐ సందీప్ కుమార్ మరియు 40 మంది సీఆర్పీఎఫ్ కేంద్ర బలగాలు, స్థానికి పోలీసు లతో కలిసి కవాతు నిర్వహించి ప్రజలకు మేమున్నాం అనే ధైర్యంను, భరోస ను కల్పించారు.

## జొన్న పంటను పూర్తిగా ప్రభుత్వంమే కొనుగోలు చేయాలి

**బోథ్ ఏప్రిల్ 6,సూర్య మేజర్ న్యూస్**

రైతులు పండించిన మొత్తం జొన్న పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి రైతులు అరుగాలం ఎండనక వాన అనక ఆకలి అనక దప్పిక అనకుండా శ్రమించి ఎన్నో సవాళ్లను ఎదుర్కొని పండించిన జొన్న వంటను ఎకరానికి 8 క్వింటాళ్ల 85 కిలోలు మాత్రమే కొంటామని ప్రభుత్వం పరిమితి విధించటం వలన మిగిలిన పంటను ప్రైవేటుగా అమ్ముకొని రైతులు నష్టపోతారు కావున పరిమితిని ఎత్తివేసి మొత్తం జొన్న పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని రైతుల తరఫున బోథ్ మండల బారాస నాయకులము కోరుతున్నారు.ఈ కార్యక్రమం లో రైతులు బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

**- కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి - రైతులకు మద్దతుగా ఖానాపూర్ పట్టణంలో బిఆర్ఎస్ నాయకుల రైతుదీక్ష**

**ఖానాపూర్,ఏప్రిల్ 06 , సూర్య మేజర్ న్యూస్ :**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేలు నష్టపరిహారం, యాసంగి సీజన్ నుండే ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రైతులకు మద్దతుగా ఖానాపూర్ పట్టణంలోని ఫారెస్ట్ కార్యాలయం దగ్గర ఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ భూక్య జాన్సన్ నాయక్ మరియు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు రైతులతో కలిసి రైతు నిరసన దీక్ష చేసారు. ఈ



సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలనీ డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, వరిధ్యానం పంటకు రూ. 500 బోనస్, వ్యవసాయ కూలీలకు రూ.12000, ఎండిన పంటకు ఎకరాకు రూ.25000 వెంటనే చెల్లించి, కౌలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రైతులకు న్యాయం చేయాలని అన్నారు. ప్రాజెక్టులలో నీళ్ల ఉన్న రైతుల పంటలకు నీళ్ల ఇవ్వకుండా రైతులకు ద్రోహం చేస్తున్నారని, పంటలు ఎండిపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ, చనిపోయిన రైతులకు నష్ట పరిహారం తో పాటు, వారి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజ గంగన్న, రామునాయక్, శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, రైతులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ నియోజకవర్గ మైనారిటీ శాఖ ఇంచార్జిగా షబ్బీర్ పాషా

**ఖానాపూర్,ఏప్రిల్ 06 , సూర్య మేజర్ న్యూస్ : :**

పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ మైనారిటీ శాఖ ఇంచార్జ్ గా కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ మండల ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకులు షబ్బీర్ పాషా ను నియమించినట్లు ఏఐసిసి మైనారిటీ డిపార్ట్ మెంట్ ఛైర్మెన్ ఇమ్రాన్ ప్రతాప్ ఘరి మరియు మైనార్టీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్, తెలంగాణ మైనార్టీ ఇంచార్జ్ ఫర్హాన్ అజ్మీ ఏఐసిసి నుంచి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ పాషా మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఖానాపూర్ నియోజకవర్గ మైనారిటీ విభాగ బాధ్యతలు అప్పగించిన గౌరవ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మాబొజ్జు పటేల్ , నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ శాఖ అధ్యక్షులు, ఖానాపూర్



నియోజకవర్గ సమన్వయకర్త సత్తు మల్లేష్ కి, అదిలాబాద్ పార్లమెంట్ మైనార్టీ విభాగ ఇంచార్జ్ జూనైద్ మెమైన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఖచ్చితంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మైనారిటీలను ఏకం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణక్క గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. నియోజకవర్గ మైనార్టీ శాఖ ఇన్చార్జిగా షబ్బీర్ పాషా నియామకం పట్ల మున్సిపల్ ఛైర్మెన్ రాజుర సత్యం , మైనార్టీ మండల అధ్యక్షులు సలీం ఖాన్ తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లావ్యాప్తంగా అంగన్వాడీల నిర్వహణ సక్రమంగా నిర్వర్తించాలి

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ ఏప్రిల్ 06 సూర్య మేజర్ న్యూస్**

జిల్లావ్యాప్తంగా అంగన్వాడీల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, సూచించారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పోషన్ అభియాన్ పై మహిళా శిశు సంక్షేమ శాఖ డి డబ్ల్యు ఒ, సిడిపీఒ, ఎ సిడిపిఒ,సూపర్ వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ల ద్వారా కుటుంబ సర్వే, రిజిష్టర్ లు మెయింటెన్ ,బరువు తక్కువగా ఉన్న పిల్లలను రిమ్స్,ఉట్నూర్ సిహెచ్సి లోని ఎన్ ఆర్ సి, ఎస్ ఎన్ సి యూ, సిఫారసు, పట్ల ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్త లు, అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేస్తున్న బియ్యం బయోమెట్రిక్ ,గ్రోత్ మానటరింగ్, టి హెచ్ ఆర్ అప్డేట్ తదితర అంశాలపై సిడిపిఒ, సూపర్వైజర్లను మండలాల వారిగా వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేస్తున్న బియ్యం నకు సంబందించిన బయోమెట్రిక్ వేసిన తర్వాత వారంలోగా ఏజెన్సీ వారు కేంద్రాలకు సరఫరా కావాలని ఆదేశించారు.సంత్సరానికి ఒకసారి నిర్వహించే కుటుంబ సర్వే లో అన్ని వివరాలతో పకడ్బందీగా చేపట్టాలని, బాలమృతమ్ , కోడిగుడ్లు అందిస్తున్న వివరాలు టిహెచ్ఆర్ లో అప్ డేట్ చేయాలన్నారు.ప్రతి నెల మొదటి వారంలో గ్రోత్ మానటరింగ్ జరగాలని, గ్రోత్ మిషిన్స్ చెడిపోతే వాటి వివరాలు సమర్పించాలని తెలిపారు.శ్యామ్ మామ్ పిల్లలను గుర్తించి ఆర్ బి ఎస్ కే, టీం తో సమన్వయం చేసుకొని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, రిమ్స్ కి పంపించాలని కోరారు. 14 రోజులపాటు వైద్యాధికారుల పర్యవేక్షణలో ఉంచి పౌష్టికాహారం అందించాలని సూచించారు. మండలాల లోని హాబిటేషన్ వారిగా అంగన్వాడి టీచర్లు తక్కువ



బరువు ఉన్న పిల్లల వివరాలు సేకరించి అవసరమైన వైద్య పరీక్షలు చేయించాలని తెలిపారు.ప్రతీ మొదటి బుదవారం గ్రామ స్థాయిలో, హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ డే ను నిర్వహించి వివరాలు తెలపాలన్నారు.ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున అంగన్వాడీ కేంద్రాలు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించాలని సూచించారు. స్పాట్ ఫీడింగ్ గర్భిణి స్త్రీలు, బాలింతలు, పిల్లలకు 11 గంటల లోపు ఇవ్వాలని పేర్కొన్నారు. ఆశా వర్కర్ల దగ్గర 200 కు పైగా ఓ ఆర్ ఎస్, ప్యాకెట్లు ఉండాలని, అన్నారు.ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రజలు ఎవరూ కూడా బయటకు రావద్దని కోరారు. తల్లులు, పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ట్రైనీ కలెక్టర్ వికాస్ మహతో, డిడబ్లుఒ, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువకుని మృతి

**బోథ్ ఏప్రిల్ 6సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలోని న్యూ కాలనీకి చెందిన జాదవ్ జ్ఞానేశ్వర్ అనే యూవకుడు కుటుంబ సమస్యల వల్ల ఇంటిలో నే ఉరి వేసుకొని మృతి చెందడు. మృతి కి గల ఖచ్చితమైన కారణాలు తెలియరాలేదు.

## ఆరు గ్యారెంటీల పేరుతో,ఆరుకాలం కష్టపడే రైతులను మోసానికి,గురి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న**



**ఆదిలాబాద్ ,ఏప్రిల్ 06 సూర్య మేజర్ న్యూస్**

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం,అరు గ్యారెంటీల పేరుతో రైతులను,నట్టేంట ముంచుతుందని మాజీ మంత్రి,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న ఆరోపించారు.అన్నదాతలు ఎదుర్కుంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్, పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ వద్ద పార్టీ శ్రేణులతో పాటు రైతుల తోకల్సి, శనివారం రైతు దీక్ష చేపట్టారు.ఈ సంధ్బంగా ఆయన మాట్లాడుతూఅన్నదాతలు ఏళ్ళుగా ఎదుర్కుంటున్న కష్టాలను దూరం చేసి వారిని అక్కున చేర్చుకున్నామని, గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయంలో ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని ఆరోపించారు.రైతుల సంక్షేమంపై ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే తక్షణమే వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులు ఎదుర్కుంటున్న ఇబ్బందులను పలువురు రైతులు, నేతలు ప్రస్తావించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు బూటకపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో మాత్రం పూర్తిగా విఫలమయిందని అన్నారు. రైతుబంధు నగదును రైతుల ఖాతాల్లో ఇప్పటికీ జమ చేయడం లేదని, రైతు కూలీలకు ఆర్థిక సహాయం హామీ సంగతేంటని ప్రశ్నించారు. పుష్కలంగా సాగు నీరు ఉన్నప్పటికీ వాటి సరఫరాలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో దాదాపు ఇరవై వేల ఎకరాల వరి పంట నష్టం జరిగిందన్నారు. పంట నష్టపోయిన రైతులకు ధైర్యం చెప్పడానికి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పర్యటించిన సమయంలో సాగు నీరు సరఫరా చేయడం దేనికి నిదర్శనమని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తామని ఇచ్చిన హామీని సైతం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సోనియా గాంధీ జన్మదినం నుండి అమలు చేస్తామన్న రుణమాఫీ హామీ నాలుగు నెలలైనా అమలు కాలేదన్నారు. పంటలను బోనస్ తో కొనుగోలు చేస్తామన్న మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, అదేవిధంగా మూడు లక్షల వరకు వడ్డీ లేని పంట రుణాలను మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంలో ప్రత్యేక బడ్జెట్ విధానం అమలు చేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయల పరిహారం అందించడంతో పాటు 24 గంటల నిరంతర విద్యుత్తు సరఫరా చేయాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయని పక్షంలో భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేపట్టి వారికి అండగా నిలుస్తామని స్పష్టం చేశారు.ధర్నాలో మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్, ఎంపిపి లు మర్శెట్టి గోవర్ధన్, గంద్రత్ రమేష్, నేతలు యూనుస్ అక్బని, అలాల్ అజయ్, యాసం నర్సింగ్ రావు, రోకండ్ల రమేష్, మెట్టు ప్రహ్లాద్, నారాయణ,వేణుగోపాల్ యాదవ్,స్వరూప రాని మమత,కౌన్సిలర్లులతో పాటు ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, రైతులు పాల్గొన్నారు.

## సోనాలలో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం.

**బోథ్ ఏప్రిల్ 6సూర్య మేజర్ న్యూస్**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సోనాల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఆనాడు దీన్ దాల్ ఉపాధ్యాయ, శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదానాలను స్మరించుకుంటూ ఆ బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు,కేంద్ర నాయకత్వం పిలుపుమేరకు టిఫిన్ బయట కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోథ్ మండల బిజెపి అధ్యక్షుడు సుభాష్ పటేల్ సూర్య, బిజెపి బోథ్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ బోరే రవీందర్ , కానీ మురళీధర్, కచ్చకాయల హరీష్, బాశెట్టి రమేష్,విష్ణు,చెట్లపెల్లి రవికాంత్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తలమడుగు,ఏప్రిల్ 06 సూర్య మేజర్ న్యూస్**

బీజేపీ యువమోర్చ ఆధ్వర్యంలో తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామంలో శనివారం రోజు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ యువమోర్చ మండల అధ్యక్షుడు దాతాజీ కిరణ్ బీజేపీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. బిజెపి లో పనిచేస్తున్న కార్యకర్తలు నాయకులు దేశ అభివృద్ధి కోసమె పనిచేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్మోర్చ మండల అధ్యక్షుడు ఆడెపు శ్రీనివాస్, ఓబీసీ మోర్చ మండల కార్యదర్శి పిట్ల శేఖర్ మరియు శానం శ్రీను, రేకుల మోహన్, పూలవేణి గణేష్, దాతాజీ శ్రీనివాస్, శాగంటి విష్ణు, శీర్ల శ్రీను, పిట్ల అరవింద్, శానం గురు, నాయిని పోచన్న, పోతుగంటి రామన్న, తోట ప్రవీణ్, రాకేష్, రాజు, రామన్న గంగాధర్ మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోతులకు కోసం నీటి తొట్టెల ఏర్పాటు

**బోథ్ ఏప్రిల్ 6,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలోని నాగభూషణం పాఠశాల ఆధ్వర్యంలో కోతుల కోసం రెండు నీటి తొట్టెలను ఘాట్ సెక్షన్ ప్రాంతం లో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లొ విద్యార్థులకు జంతువుల పట్ల ఎలా మెలగాలో , విద్యార్థులకు అడవి జంతువుల



పట్ల అవగాహన కలిగించి, వాటి మనుగడ లో ఎదురయ్యే సమస్య ల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు .మూగజీవాలకు నీళ్లను అందుబాటులో ఉంచేటట్టు చూస్తామని తెలిపారు .భవిష్యత్తులో విద్యార్థులు ఇలాంటి కార్యక్రమములు ఇంకా ఎన్నో చేయాలని ప్రిన్సిపాల్ కిషోర్ కుమార్ కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**బెల్లంపల్లి, ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్:**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం రోజున బెల్లంపల్లి పట్టణంలో జాతీయ కమిటీ పిలుపు మేరకు బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వేరబెల్లి సూచన మేరకు బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు ధార కళ్యాణి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిపి అనంతరం శ్రీ కోదండరామాలయం శక్తి కేంద్రం పరిధిలో టిఫిన్ బైటక్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ టిఫిన్ బైటక్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నగునూరి సుధీర్ గౌడ్, బెల్లంపల్లి అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ పాల్గొని పలు సూచనలు చేసారు. నరేంద్ర మోడీ సూపరిపాలనకి ఆకర్షతులయ్యి ఈ రోజు పలువురు పార్టీలో చేరడం జరిగిందని వారికి బిజెపి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి వెంకట క్రిష్ణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నూతనంగా ఎన్నిక అయిన బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు ధార కళ్యాణి ని శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి వెంకట క్రిష్ణ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల వారి వరకు కేంద్ర ఫలాలు చెంది దేశంలో పేదరికం లేకుండా కులాలకు మతాలకు అతీతంగా దేశం అభివృద్ధి చెంది ప్రపంచంలో భారత దేశాన్ని విశ్వ గురువుగా ఉంచాలని ఒక గొప్ప ఉద్దేశంతో 1952 శ్యామ ప్రసాద్ ముఖర్జీ భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ అయినా జనసంఘ్ ని స్థాపించడం జరిగింది. 1980 లో భారతీయ జనతా పార్టీగా మారి 3 సీట్ల నుండి 337 సీట్లకు చేరుకొని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా ఆవిర్భవించిన బిజెపి పార్టీ 44వ ఆవిర్భవ జయంతి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కచ్చితంగా 400 సీట్లు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేస్తూ పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ను అధిక మెజారిటీతో గెలిపించే దిశగా మేమందరం పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకల నర్సింగ్,కనకం విజయ్, ఆకుల శంకర్, కనకం శ్రీనివాస్, బాసబోయిన యుగేందర్, వోద్నాల స్వామి, జీధుల రాములు, గణేష్, గోలి శ్రీనివాస్, సల్లం సుమలత, ఎల్లందుల ఊహ ప్రసన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాంధీ యుగం పై విస్తరణ ఉపన్యాసం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్:**



బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం గాంధీ యుగం అనే అంశంపై ప్రత్యేక విస్తరణ ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. కళాశాల చేపడుతున్న వినూత్న, విభిన్న కార్యక్రమాలలో భాగంగా బెస్ట్ ప్రాక్టీస్ కింద ప్రత్యేక అంశాలపై అన్ని గ్రూపుల విద్యార్థులకు ఒకేసారి బోధన చేపట్టే కార్యక్రమం ఇదని పేర్కొన్నారు. ఇందులో భాగంగా శనివారం హిస్టరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.ఏకాంబరం రిసోర్స్ పర్సన్ గా విద్యార్థులకు, అధ్యాపకులకు విస్తరణ ఉపన్యాసం ఇచ్చారు. ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎస్. శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు.స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీని నిర్వహించిన పాత్ర గురించి రిసోర్స్ పర్సన్ ఏకాంబరం వివరించారు. మహాత్మా గాంధీ బాల్యం నుంచి మొదలు దక్షిణాఫ్రికాలో ఆయన అనుభవాలు, భారతదేశానికి తిరిగి రావడం, భారతదేశంలో అనేక శాంతియుత ఉద్యమాలకు పిలుపునివ్వడం, స్వాతంత్ర్యం సంపాదించడంలో కీలక పాత్ర పోషించడం తదితర విషయాలపై అన్ని తరగతుల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ టి ఎస్ ప్రవీణ్ కుమార్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ ఎస్ శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్ డాక్టర్ ఏకాంబరం, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహదేవ్ ఆలయం కలశ స్థాపనకు హాజరైన ఎంపి అభ్యర్థి గోడం నగేష్



**బజార్ హత్నూర్ ,ఏప్రిల్ 06,సూర్య మేజర్ న్యూస్**

బజార్ హత్నూర్ మండలంలోని చందునాయక్ తండా గ్రామంలో మహాదేవ మందిర్‌లో జరిగిన కలశ స్థాపన కార్యక్రమంలో శనివారం బీజేపీ లోక్ సభ అభ్యర్థి గోడం నగేష్ పాల్గొనటం జరిగింది. ఎంపి అభ్యర్థికి గ్రామపెద్దలు శాలువాతో సత్కరిచటం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి బీజేపీ బజార్ హత్నూర్ మండల్ అధ్యక్షులు బత్తిని సుధాకర్,ప్రధాన కార్యదర్శి పెరుగు సంతోష్, వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు అజడే కేవలసింగ్, గిర్నూర్ ఎంపీటీసీ సొంటకే గజానంద్ సొసైటి చైర్మన్ వెంకన్న,మాజీ సర్పంచులు మడవి ప్రకాష్, మారుతీ,జంగు, టాక్డే షేర్ సింగ్ , నానం రమణ సోషల్ మీడియా కన్వీనర్ వాగంబరే జ్ఞానేశ్వర్, రబడే రవి, టాకడే రమేష్, పద్వాల్ నానక్ సింగ్ తదితరులు మరియు బీజేపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ,బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు ఇద్దరూ చెల్లని రూపాయిలే

...జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు భూపెల్లి శ్రీధర్

**బజార్ హత్నూర్ ,ఏప్రిల్ 06,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ పార్లమెంట్ ఏన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం.సుగుణక్కను భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం, మహిళా సాధికారత ఉంటుంది అనిఈరోజు సాధారణ ఆదివాసి ఆడ బిడ్డను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పార్లమెంట్ అభ్యర్థిత్వాన్ని ఇచ్చింది. మనకు తెలంగాణ ను ఇచ్చిన సోనియాగాంధీకి ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానాన్ని గెలిపించి బహుమతిగా ఇచ్చి రాహుల్ గాంధీని ఈ దేశ ప్రధాన మంత్రిగా చేసేందుకు కృషి చేయాలని కోరారు.అలాగే బీజేపీ ఎంపీ అభ్యర్థి



తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎంపీగా, ఎమ్మెల్యే గా, మంత్రిగా, గిరిజన సహకార సంస్థ కో-ఆపరేటివ్ చైర్మన్ గా ఆదిలాబాద్ జిల్లా కు చేసిన అభివృద్ధి శూన్యం అని బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి గోడం.నగేష్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గా చెల్లబాటు కానీ వారు ఎంపీగా బీజేపీ ఎంపీ అభ్యర్థిగా ఎట్లా చెల్లుబాటు అవుతారు అని,బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి గోడం.నగేష్ పై భూపెల్లి.శ్రీధర్. విమర్శలు చేశారు.బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం.సక్కు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రెండు సార్లు ఎమ్మెల్యే గా, అసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా అవకాశం ఇచ్చి గెలిపిస్తే కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి వెన్నుపోటు పొడిచి కన్న తల్లి పాలు త్రాగి తల్లి రొమ్ములనే తన్నిన అభినవ కట్టప్ప బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సక్కు అని అన్నారు.అసిఫాబాద్ నియోజకవర్గ గోండు బిడ్డలకు ఎమ్మెల్యేగా ఆయన చేసిన అభివృద్ధి శూన్యం అని మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గా పోటీ చేయడానికి చెల్లు బాటు కానీ ఆత్రం సక్కు ఎంపీ గా పోటీచేయడానికి ఎట్లా చెల్లుబాటు అవుతాడని భూపెల్లి శ్రీధర్ ఎద్దేవా చేశారు.ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం.సుగుణక్కని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజల ఆశాజ్యోతి గా మన సమస్యలపై పార్లమెంట్లో మాట్లాడి పరిష్కరించే నాయకురాలుగా మనం అవకాశం ఇవ్వాలని,ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు ఏర్పాటు అవుతుందని భూపెల్లి.శ్రీధర్ ప్రజలను కోరారు.

# పకడ్బందీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 6 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో మే 13వ తేదీన నిర్వహించే పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు ఎన్నికలకు సంబంధించి జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ అదనపు కలెక్టర్ దాసరి వేణులతో కలిసి పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఫిబ్రవరి 8వ తారీకు వరకు 4,55,437 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వీరికి 676 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు . అసెంబ్లీ ఎన్నికల్లో 597 ఏర్పాటు చేయగా ఇప్పుడు ఆ సంఖ్య 676 పెరిగిందని దీనిలో 47 సమస్యాతక, 22 మావోయిస్టు ప్రభావిత, 56 నెట్వర్క్ లేని పోలింగ్ కేంద్రాలుగా గుర్తించినట్లు వివరించారు. గత అనుభవాల దృష్ట్యా పోలింగ్ సిబ్బందికి ఇబ్బందులు కాకుండా పోస్టల్ బ్యాలెట్ వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిక్షణ సమయంలోనే ఫామ్ 12 ద్వారా దరఖాస్తు తీసుకుంటున్నట్లు తెలిపారు. సదరు ఉద్యోగి జిల్లాలో లేదా వారి సొంత నియోజకవర్గంలో ఓటు వేసే వెసులుబాటు ఉంటుందన్నారు. దీనిని ముందుగానే తెలియజేయాల్సి ఉంటుందని, పోస్టల్ ఉద్యోగులు మే 3 నుండి 8వ తారీఖు వరకు ఓటు వేయవచ్చున్నారు. ఓటు వినియోగం రోజు ప్రత్యేక సాధారణ సెలవు దినం వర్తిస్తుందని వివరించారు. ఫిర్యాదుల స్వీకరణ కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఫిర్యాదులను 1950 లేదా 08733279033 నెంబర్ కు ఫోన్ చేసి చెప్పవచ్చు అన్నారు. ఫామ్ 12 డి ద్వారా వికలాంగులు వృద్ధులు ఇంటి నుండే ఓటు వేయవచ్చని దీనికోసం ముందస్తుగా నమోదు చేసుకోవాలన్నారు. జిల్లాలో 9566 మంది ఇటువంటి వారు ఉన్నట్లు గుర్తించామని, 40 శాతం కంటే ఎక్కువగా వికలాంగ సర్టిఫికెట్ ఉన్నట్లయితే ఇంటి నుండి ఓటు వేయవచ్చున్నారు. జిల్లాలో గత ఎన్నికల్లో తక్కువ ఓటింగ్ నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ మాట్లాడుతూ నెట్వర్క్ లేని పోలింగ్ కేంద్రాలు గతంలో 39 ఉండేవని ప్రస్తుతం 56 కు పెరిగాయని తెలిపారు జిల్లాలో ఇప్పటివరకు 9062630 నగదు, 787 లీటర్ల లిక్కర్ దీని విలువ 3,94,802 ఉంటుందని, 1.05 కిలోల గంజాయి తోపాటు, 17 మిక్సర్ గ్రైండర్లు, 43 ఎయిర్ కూలర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రశాంత ఎన్నికల కోసం గ్రామాల్లో పెద్ద ఎత్తున పోలీసులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మండలాల్లో సిఆర్పిఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు నిర్భయంగా ఓటు వేయాలని సూచించారు.

### వేసవి పట్ల అప్రమత్తంగా ఉండాలి

రానున్న వేసవికాలంలో ఎండలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. అవసరమైతే తప్ప పగటిపూట ఇంటిలో నుండి బయటకు వెళ్లకూడదని సాధ్యమైనంత ఎక్కువగా నీటిని తీసుకోవాలన్నారు. వేసవి నేపథ్యంలో ఉపాధి హామీ పనుల కేంద్రాల్లో అవసరమైన తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ తో పాటు, నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో తాగునీరు ఇబ్బందులు లేకుండా అధికారులు అహర్నిశలు కృషి చేస్తున్నారని, దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం కూడా జిల్లాకు ప్రత్యేక అధికారిని కేటాయించినట్లు తెలిపారు. జిల్లాలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ నీటి ఎద్దడి లేకుండా చూస్తున్నారని తెలిపారు. మిషన్ భగీరథ నీరు చివరి ఇంటి వరకు ఇవ్వడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు అలా జరగని పక్షంలో స్థానిక వనరులను ఉపయోగించుకోనున్నట్లు వివరించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే లోక్ సభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### - ప్రతిఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి - ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య పంతాటి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 6 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

కుమురంబీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కె. సురేష్ కుమార్ అదేశాల మేరకు , ఆసిఫాబాద్ డివిప్పీ సదయ్య పంతాటి అద్వర్యంలో జైనూర్ మండలం లోని దుబ్బగూడ , పోచంలొద్ది , ఉషేగామ్ జంగామ్ గ్రామాలలో సిఆర్పిఫ్ కేంద్రబలగాలలు సందర్శించి మన తెలంగాణలో మే 13 తేదీన జరగబోయే లోక్ సభ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అల్లర్లు లేకుండా జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి, ఆసిఫాబాద్ డివిప్పి సదయ్య పేర్కొన్నారు. ఉదయం 6 గంటలు జైనూర్ మండలంలోని దుబ్బగూడా , పోచంలొద్ది, ఉషేగామ్ జంగామ్ గ్రామాలలో జైనూర్ సిఐ అంజయ్య మరియు సిఆర్పిఎఫ్ ఎసి రాకేష్ కుమార్ , జైనూర్ ఎస్సై సందీప్ కుమార్ సిఆర్పిఎఫ్ కేంద్ర బలగాలతో సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయ లోక్ సభ ఎన్నికను ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలి అని, ఎలాంటి అవాంఛనీయమైనా సంఘటలకు జరగకుండా ఉండాలి అని అన్నారు. ప్రతిఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి, ప్రచారం సమయంలో ఎలాంటి గ్రూప్ తగాదాలు , గొడవలు , అల్లరులు పెట్టుకోవద్దు అని సూచించారు, ఎలక్షన్ రోజు ఎలాంటి ప్రచారాలు నిర్వహించకుండా తమ అమూల్యమైన ఓటు ను వినియోగించుకోవాలి అని అన్నారు. అనంతరం డీఎస్పీ సదయ్య అద్వైర్యం లో జంగామ్ గ్రామంలో జైనూర్ సిఐ అంజయ్య , సీఆర్పీఎఫ్ ఎసి రాకేష్ కుమార్ , జైనూర్ ఎస్ఐ సందీప్ కుమార్ 40 మంది సీఆర్పీఎఫ్ కేంద్ర బలగాలు, స్థానికి పోలీసు లతో కలిసి కవాతు నిర్వహించి ప్రజలకు మేమున్నాం అనే ధైర్యంను, భరోస ను కల్పించారు.



## ఏఒక్క గ్రామంలో త్రాగు నీటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

### - బెల్లంపల్లి ఆర్డీవో పి.హరికృష్ణ



**బెల్లంపల్లి, ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి ఆర్డీవో కార్యాలయంలో బెల్లంపల్లి డివిజన్ లోని అన్ని మండలాల మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు మరియు మండల పంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆర్డిఓ హరికృష్ణ మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ఏ ఒక్క గ్రామంలో కూడా త్రాగు నీటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ఒకవేళ గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలోని బోర్లు ఎండిపోయినచో రైతుల వద్ద ఉన్న వ్యవసాయ బోర్ల నుండి నీటి సరఫరా చేయాలి, ఎండల తీవ్రత దృష్ట్యా అన్ని ముఖ్యమైన కూడళ్ల వద్ద చలివేంద్రములను ఏర్పాటు చేయాలని నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు కలుపుకొని దాదాపు 60 చలివేంద్రాలు ఏర్పాటు చేయుటకు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా అగ్నిమాపక సిబ్బంది కూడా అందుబాటులో ఉండి ఎలాంటి ప్రమాదాలు జరిగిన తక్షణమే స్పందించాలి అని అన్ని శాఖల వారు తమ కార్యాలయాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని వారికి సూచించారు.

## హైదరాబాద్ సభకు బయలు దేరిన నాయకులు



**కడెం,ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్ :**
ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో కడెం మండలం నుండి తుక్కుగూడ జన జాతర సభకు శనివారం కడెం మండల నాయకులు బయలుదేరారు. ఇందులో మండల నాయకులు తుమ్మల మల్లేష్ ముస్కు రాజ్ మాదాసు రాజేశ్వర్ తాళ్లపల్లి రమేష్ దుర్గం రాజేష్ బుర్ర రాజ్ కుమార్ సుమన్ శీను వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబంను పరామర్శించిన బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్

**నేరేడిగొండ ఏప్రిల్ 6,సూర్య మేజర్ న్యూస్**
నేరేడిగొండ మండలం వాంకిడి గ్రామానికి చెందిన తూము రాజేందర్ అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్.



## గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు పూర్తి స్థాయి సౌకర్యాలు

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**ఆసిఫాబాద్ ప్రతినిధి 6 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**
పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే నిరుద్యోగ అభ్యర్థులకు అవసరమయ్యే పుస్తకాలు, పత్రికలు, స్టడీ మెటీరియల్ గ్రంథాలయంలో అందుబాటులో ఉంచడంతో పాటు వేసవి దృష్ట్యా



ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, విద్యుత్ ఇతర సౌకర్యాలు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు గ్రంథాలయంలో పూర్తి సౌకర్యాలు కల్పించాలని, అభ్యర్థులకు అవసరమయ్యే టేబుల్, రైటింగ్ పాడ్స్, పుస్తకాలు సమకూర్చాలని గ్రంథాలయ అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా గ్రంథాలయంలో ఇన్వర్టర్ సమకూర్చాలని, త్రాగునీటితో పాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు అవసరమైన పుస్తకాలు, పత్రికలను ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, గ్రంథాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ

**నేరడిగొండ ఏప్రిల్ 6,సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండాను ఎగరవేశారు అనంతరం సభ్యులు సంతోష్ మాట్లాడుతూ ప్రపంచంలోనే బిజెపి పార్టీ అతి పెద్ద పార్టీగా ఆవిష్కరించిందని అన్నారు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పార్లమెంటు సభ్యులై గొడమ్ నగేష్ గారిని గెలిపించాలని మండల పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు అలాగే బిజెపి పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘోర రోడ్డు ప్రమాదం ఒకరు మృతి

### - మరో ఇద్దరికి పరిస్థితి విషమం

**తలమడుగు,06ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**




తలమడుగు మండలంలోని సుంకిడి సాయిలింగి మధ్యలో గల షఫీ క్రషర్ దగ్గర శనివారం రోజు ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది ఇందులో ఒకరు ఆసుపత్రికి తరలిస్తుండగానే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పూర్తి వివరాల్లోకి వెళ్ళగా మహారాష్ట్ర పిప్పల్ గావ్ గ్రామానికి చెందిన బెందరి గోపాల్ గుర్నాలే అంకుష్ గుర్నాలే ఈశ్వర్‌లు సుంకిడి గ్రామానికి ఎంహెచ్26బిఎన్6732 ద్విచక్ర వాహనం పై సుంకిడి గ్రామానికి వస్తుండగా అదిలాబాద్ నుంచి మహారాష్ట్ర వైపుగా వెళ్తున్న మ్యాక్స్ ఎంహెచ్29బిఈ6441 వాహనం నడుపుతున్న శేంబేడే సంజీవ్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ తన వాహనాన్ని ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై వస్తున్న ముగ్గురు తీవ్ర గాయాల పాలయ్యారు స్థానికులు వెంటనే వాళ్లను రిమ్స్‌కు తరలించగా రిమ్స్ తరలిస్తుండగానే మార్గమధ్యంలో బెండారే గోపాల్ మరణించినట్లు పోలీసులు తెలిపారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

## రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి..ఎమ్మెల్యే కోవలక్ష్మి

### -దీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి బీఆర్ఎస్ నాయకులు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 6 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**
శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో రైతులకు మద్దతుగా నిర్వహించిన ఒకరోజు రైతు దీక్షలో పాల్గొని మాట్లాడారు. మొద్దు ప్రభుత్వాన్ని నిద్రలేపడానికి రైతు దీక్షలు చేస్తున్నామన్నారు.వంద రోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు చనిపోయారని, వారి కుటుంబాలను ఏ మంత్రి పరామర్శించడం లేదని ఆరోపించారు. రైతులకు చెందిన ఎండిన పంటపొలాలను చూడడానికి రావడం లేదని, కరెంటు లేదని, నీళ్లు లేవని, కేవలం కన్నీళ్లే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు రాజకీయాలు, చిల్లర మాటలు మాని, రైతులను కాపాడాలన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వము దిగొచ్చి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల పరిహారం చెల్లించాలని, చనిపోయిన రైతుల కుటుంబాలకు 20 లక్షలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని 2 లక్షల రైతు రుణమాఫీ, రైతుబంధు 15 వేలు, వడ్లకు మక్కలకు 500 బోనస్, రైతు కూలీలకు 12 వేలు, కౌలు రైతుల 15 వేలు ఇవ్వాలని పలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు, మహిళా సీనియర్ నాయకురాలు సరస్వతి, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, సింగిల్ విండో చైర్మన్లు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, ఎంపిటీసీలు, మాజీ సర్పంచులు, రైతులు, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా విలేకరులు..ఎమ్మెల్యే కోవలక్ష్మి




**ఆసిఫాబాద్ ప్రతినిధి 6 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వము, ప్రజలకు మధ్య విలేకరులు వారధిగా పనిచేస్తున్నారని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి పేర్కొన్నారు.



శనివారం జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యాలయంను జడ్పిటిసి సభ్యుడు అరిగెలా నాగేశ్వర రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వము ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లడానికి విలేకరులు ముఖ్యపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఏ మూలాన జరిగిన విషయాలను ఎప్పటికప్పుడు సమాచారాన్ని ప్రజల ముందు ఉంచేది విలేకరులని కొనియాడారు. విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ నాయకురాలు సరస్వతి, సింగిల్విండో చైర్మెన్ అలిబీన్ అహ్మద్. ప్రసాద్ గౌడ్. నిసర్. టౌన్ ప్రెసిడెంట్ అహ్మద్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

## భైంసాలో బిఆర్ఎస్ శ్రేణుల రైతు నిరసన దీక్షలు

**భైంసా,ఏప్రిల్ 06,సూర్య మేజర్ న్యూస్**

బైంసా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు అన్నదాతలైన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రైతు నిరసన దీక్ష చేపట్టారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి రైతులకు న్యాయం చేయాలని రైతుల పక్షాన ముధోల్ నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ పడకంటి రమాదేవి,విలాస్ గాదేవార్,డాక్టర్ కొర్రెవార్,కుబీర్ మార్కెట్ చైర్మన్ గంగా చరణ్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మేస్థితిలో లేరు

**-ఆదిలాబాద్ పార్లమెంటు ఇంచార్జ్ పాయల శంకర్**
**- లక్ష 30 వేల ఓట్లే లక్ష్యంగా పనిచేయాలి-ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**

**భైంసా,ఏప్రిల్ 06,సూర్య మేజర్ న్యూస్**

మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీని,10 సంవత్సరాల పాటు ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మేస్థితిలో లేరని అదిలాబాద్ పార్లమెంటు ఇంచార్జ్



ఎమ్మెల్యే పాయల శంకర్,ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు.భైంసా లోని ఎస్ ఎస్ కాటన్ ఇండస్ట్రీలో ఏర్పాటుచేసిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మూడోసారి బిజెపి ప్రభుత్వంఅధికారంలోకి రావడం ఖాయం అన్నారు. రాష్ట్రంలో త్వరలో వచ్చేది బిజెపి ప్రభుత్వమేనన్నారు. 8 స్థానాలకు 80 స్థానాలు వచ్చి తీరుతాయి అని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు మరింత కష్టపడాలని, భారీ మెజార్టీతో గెలుపే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పతనమైందని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అదే ఉంటుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాళేశ్వరం ప్రాజెక్టు, ఫోన్ టాపింగ్ పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పబ్బం



గడుపుతున్నారన్నారు. నాలుగు నెలల కాలంలో ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో 1,30,000 ఓట్ల ఎలక్షన్ గా కార్యకర్తలు పని చేయాలన్నారు. ఎంపీ టికెట్ ఆశించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబుకు ఏదైనా కేంద్రంలో నామినేటెడ్ పోస్ట్ ఇప్పించాల్సిందిగా ఆయన విన్నవించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

### ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ లో బిజెపి పట్టణ అధ్యక్షుడు సత్రం రమేష్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ బోలిశెట్టి తిరుపతి సమక్షంలో శనివారం నస్పూర్ శ్రీరాంపూర్‌లోని పలు శక్తి కేంద్రంలలో జెండా ఆవిష్కరనా చేసి ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.అనంతరం కృష్ణ కాలనీలోని శాంతి మైదానంలో బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు అందరూ అల్పాహార బైఠక్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కమలాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సదానందం, జిల్లా నాయకులు మిట్టపల్లి మొగిలి,పట్టణ నాయకులు బద్రి శ్రీకాంత్, మేడిశెట్టి మహేష్,సత్యం, కూన రాయమల్లు, సోషల్ మీడియా ఇంచార్జి కామరాజు, గరిగల శ్రీను, కిసాన్ మోర్చా నాయకులు తిరుపతి, రత్నం,కొండ వెంకటేష్,రాగిడి రవి,రామగిరి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ లకు కన్వీనర్లకు అవగాహన సదస్సు




**అదిలాబాద్ రూరల్,ఏప్రిల్ 06,సూర్య మేజర్ న్యూస్**

అదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలో నూతనంగా ఏర్పాటైన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ లకు పాఠశాల ఉపాధ్యాయులకు ఐకెపి సీసీలకు శనివారం బోత్ మండల కేంద్రంలోని రైతు వేదికలో స్థానిక ఎంపీడీవో రమేష్ డి ఈ ఈ శంకర్ ఐకెపి ఎపిఎం మాధవ్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో 48 అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని వాటికి సంబంధించినటువంటి అకౌంట్ నెంబర్లు కూడా ఓపెన్ చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థుల తాగునీటి సౌకర్యం కల్పించడానికి మండలంలోని 39 పాఠశాలకు 39 యూనిట్లకు 38 లక్షల రూపాయల్లో మంజూరు కావడం జరిగిందని ఒక్కొక్క యూనిట్కి ఒక లక్ష రూపాయల వరకు ఖర్చు చేయవచ్చని అన్నారు.పాఠశాలలో మరమ్మత్తుల కోసం 26 తరగతి గదులకు రెండు లక్షల రూపాయల చొప్పున 52 లక్షల రూపాయలు వరకు ఖర్చు చేసే వెసులుబాటు ఉంటుందని. ఇన్నోవేషన్ ఆఫ్ ఎగ్జిటింగ్ టాయిలెట్ కోసం బాయ్స్ టాయిలెట్ కోసం 38 గర్ల్స్ టాయిలెట్ యూనిట్ కోసం 45 మొత్తం 83 టాయిలెట్ నిర్మాణం కోసం 29 లక్షల 5000 రూపాయలు సాంక్షన్ ఇవ్వడం జరిగిందని అన్నారు ఎలక్ట్రిషన్ కోసం 52 యూనిట్లకు 13 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగిందని అన్నారు. యూనిట్ ప్రారంభించడం ముందు అడ్వాన్స్ రూపంలో 25% రూపాయలు ముందుగా విడుదల చేయడం జరుగుతుందని అనంతరం జరిగిన పనిని దాన్నిబట్టి మిగతా అమౌంట్ ద్వారా ఎస్టిమేట్ చేసి మిగతా డబ్బులు విడుదల చేయడం జరుగుతుందని ఎంపీడీవో రమేష్ అన్నారు. 25000 లోపు చిన్నచిన్న పనులు గాని ఏమైనా చేసుకుంటే అటువంటి దానికి సభ్యులే పని చేసుకోవచ్చని వాటికి సంబంధించిన బిల్లు సమర్పించాలని అన్నారు. రూ 25వేల నుంచి లక్ష వరకు జరిగిన పనులకు సంబంధిత ఎంపీడీవో ఏ ఈ పనులు జరిగిన ఎస్టిమేట్ ని చూసి పర్యవేక్షించిన తర్వాత మాత్రమే లక్ష రూపాయల వరకు ఎంపీడీవో అనుమతి ఇస్తారని. నుంచి పై ఎంతవరకు పని జరిగినా వాటికి ఎంబి రికార్డు ప్రకారమే డబ్బు చెల్లించడం జరుగుతుందని అన్నారు. చైర్ పర్సన్ లు పాఠశాల హెడ్మాస్టర్లు అడిగినటువంటి కొన్ని సందేహాలను ఎంపీడీవో రమేష్ ఏఈ శంకర్ నివృత్తి చేశారు. అనంతరం మండల్ స్వామి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రేమలా మాట్లాడుతూ మా గ్రామ సంఘం అధ్యక్షులు అందరూ కొత్తవారిని పనుల విషయంలో ప్రతి పాఠశాల హెడ్మాస్టర్లు చైర్ పర్సన్ లకు సహకారం అందించాలని కొన్ని తెలియని విషయాలు ఉంటే తెలియజేయాలని అప్పుడే మా చైర్ పర్సన్ లకు పనులు చేయడానికి ముందుకు వస్తారని ఆమె హెడ్మాస్టర్లను వేడుకున్నారు.. పలువురు హెడ్మాస్టర్లు తప్పకుండా చైర్పర్సన్కు సహకారం అందిస్తామని పాఠశాల అభివృద్ధి కోసం తనవంతుగా సహకారాలు అందిస్తామని పలువురు హెడ్మాస్టర్లు హామీ ఇచ్చారు. షాప్ కార్యక్రమంలో 48 అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్లు పాఠశాల హెడ్మాస్టర్లు ఐకెపి సిసిలు తదితరులు పాల్గొన్నారు.

### అత్యాచారయత్నం కింద వ్యక్తిపై కేసు నమోదు.

**నేరడిగొండ ఏప్రిల్ 06 సూర్య మేజర్ న్యూస్**

అత్యాచారయత్నం కింద వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు, స్టేషన్ హౌస్ అధికారి రాథోడ్ మారుతి, విలేకరులకు తెలిపారు. వివరాల ప్రకారం మండలంలోని గుత్పాల గ్రామానికి చెందిన మహిళపై అదే గ్రామానికి చెందిన దేవరకొండ అనిల్ అనే వ్యక్తి శుక్రవారం రాత్రి సమయం 9 గంటల ప్రాంతంలో తన చిన్నమ్మ ఇంట్లో ఉండగా ఆమెపై అత్యాచార ప్రయత్నం చేసాడు ఆమె భయాందోళనకు గురై కేకలు వేయగా వదిలేసి పారిపోయాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ అనంతరం అనిల్ అనే వ్యక్తి పై చేసిన నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**నిర్మల్ ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్**

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్యాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదర్శ పాఠశాలల కమిటీల ఏర్పాటు, చేపట్టనున్న పనులపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని 672 పాఠశాలలలో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. ప్రతి పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం, నిర్వహణ, త్రాగునీరు, విద్యుత్ సదుపాయం, విద్యుత్ బిల్లు తగ్గించుటకు సౌర పలకాల ఏర్పాటు వంటి వాటిని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా తీర్మాణాలు చేసి పనులను చేపట్టాలని సూచించారు. ప్రతీ పాఠశాలలో కమిటీలను ఏర్పాటు చేసి గ్రామాలలో మహిళా సమాఖ్య అధ్యక్షులు, పట్టణాలలో పట్టణ సమాఖ్య అధ్యక్షులు చైర్మన్‌గా ఉంటారని తెలిపారు. ప్రతి కమిటీ పేరు మీద బ్యాంక్ ఖాతా తెరవాలని సూచించారు. బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించడం, అవసరమైన వసతుల కల్పన కు ప్రణాళికలు తయారు చేయడం, రోజువారీ హాజరు సమీక్ష, మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణ, ఆర్థిక వనరులను సక్రమంగా వినియోగించేలా చూడడం, వంటి పనులపై స్పష్టి సారించాలన్నారు. పాఠశాలలలో మరుగుదొడ్ల నిర్మాణానికి గ్రామీణ ప్రాంతాలలో ఈజీఎస్ కింద, పట్టణ ప్రాంతాలలో మున్సిపాలిటీలా ఆధ్వర్యంలో చేపట్టాలని అన్నారు. చేపట్టిన పనులను నాణ్యత ప్రమాణాలను పాటించి పూర్తి చేయాలనీ సూచించారు. పనుల ప్రారంభానికి ముందు, తర్వాత నివేదికలతో పాటు ఫోటోలను సమర్పించాలని సూచించారు. పాఠశాల అభివృద్ధిలో ఏఎల్ఎఫ్,ఎస్ హెచ్‌జి సభ్యులను భాగస్వాములుగా చేసి గుణాత్మక విద్య లక్యం దిశగా అడుగులు వేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ రవీందర్‌రెడ్డి,డిఆర్డిఓ విజయలక్ష్మి, సిపిఓ బాబురావ్, జడ్పి సిఈఓ గోవింద్,ఇంజనీరింగ్ శాఖల అధికారులుఅశోక్ కుమార్, శంకరయ్య,సంతోష్, ఎంపిడిఓలు,ఎంఈఓలు, మహిళా సమాఖ్య సభ్యులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ యూనియన్ సభ్యత్వ నమోదు నిర్వహణ

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే 7గనిపై శనివారం టీబీజీకేఎస్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టీబీజీకేఎస్ కేంద్ర స్టీరింగ్ కమిటి సభ్యుడు తొంగల రమేశ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ కార్మిక సంఘాలు కార్మికుల డిపెండెంట్ ఉద్యోగాలు పోగొడితే టీబీజీకేఎస్ గడిచిన 10 సంవత్సరాల్లో కారుణ్య నియామకాలతో 20 వేల ఉద్యోగాలు కల్పించడం జరిగిందని,సింగరేణిలో 43వేల మంది కార్మికులున్నారంటే తమ యూనియన్ కృషితోనేనని పేర్కొన్నారు.కార్మికులు ఉత్సాహంగా ముందుకచ్చి యూనియన్ సభ్యం తీసుకుంటున్నారని తెలిపారు.టీబీజీకేఎస్ యూనియన్ కోలిండియాలోని లేని అనేక హక్కులను సింగరేణి కార్మికులకు సాధించిపెట్టిందన్నారు.కార్మికుల సంక్షేమాభివృద్ధికి కృషి చేసిన,కార్మికుల సమస్యలను పరిష్కరించిన ఏకైకా యూనియన్ టీబీజీకేఎస్ అన్నారు. టీబీజీకేఎస్ యూనియన్ కి పూర్వవైభవం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సింగరేణి గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈనెల 24న గోదావరిఖనిలో యూనియన్ జనరల్బాడీ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని సమావేశానికి కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో దుర్గయ్య, రాజునాయక్, రాజేశం, గురుమూర్తి, రాజనర్సు, రత్నాకర్రెడ్డి, పోషం పాల్గొన్నారు.

## కొత్తగా వేసిన బోర్లకు మోటర్లు బిగించాలి



**బెల్లంపల్లి టౌన్, సూర్య మేజర్ న్యూస్.**

హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగ కలిసిన ఓబిసి వైస్ చైర్మన్ బండి ప్రభాకర్, ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి మున్సిపాలిటీలో చేయవలసిన పనుల కొరకు అలాగే కొత్తగా వేసిన బోర్లకు మోటర్లు బిగించడం కొరకు ఎమ్మెల్యే వినోద్ తో చర్చించడం జరిగిందని. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని, బోర్లకు మోటర్లు బిగిద్దామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి ప్రభాకర్ 12వ వార్డుకు చెందిన మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో రైతు నిరసన దీక్షలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



**బెల్లంపల్లి టౌన్, ఏప్రిల్ 6 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రైతు బాంధవుడు, మాజీ సీఎం కేసీఆర్ పిలుపుమేరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసీ ఏరియాలో శనివారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులకు మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య హాజరై మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే రాబోయే ఎలక్షన్ ఎంపీ ఎలక్షన్లో బీఆర్ఎస్ నాయకులకు అధిక ఓట్లు వేసి గెలిపించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోనే నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ లో ఘనంగా బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**నిర్మల్ ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలో బీజేపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వచించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ. బీజేపీ పార్టీ ఆవిర్భావమై ఇద్దరు ఎంపీలతో మొదలైన ప్రస్థానం మూడు వందలకు పైగా పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకొని దేశములోనే అతి పెద్ద పార్టీగా అవతరించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



## తుక్కుగూడలోనీ జన జాతర సభకు తరలిన కాంగ్రెస్ నేతలు

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్.**

పార్లమెంట్ ఎన్నికలకు శంఖారావం మోగించేందుకు తుక్కుగూడ వేదికగా కాంగ్రెస్ పార్టీ భారీ ఎత్తున నిర్వహిస్తున్న జన జాతర భారీ బహిరంగ సభకు చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఆద్వర్యంలో మందమర్రి మండలం, పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు, మహిళలు, నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో శనివారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకుడు సొత్కు




సుదర్శన్ లు మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల నేపథ్యంలో తుక్కుగూడ జనజాతర బహిరంగ సభలో పాల్గొంటున్న ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అగ్రనేతల చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు వచ్చిన హామీ మేరకు ఇప్పటికే ఆరు గ్యారెంటీల పథకాలను అమలులోకి తెచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మాటకు కట్టుబడి, ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలు తీరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు నీలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్, పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గడ్డం రజిని, మహిళా నాయకురాలు నుగూరి రాధ, దాసరి స్రవంతి, నాయకులు ఆకుల అంజి, ఆకుదారి శ్రీనివాస్, అందుగుల లక్ష్మణ్, చిప్పకుర్తి శశిధర్, సలిగంటి జీవన్, సొప్పరి గౌరయ్య, శంకర్, పెంచాల రాయలింగు, కనకరాజు, అలుగుల నాగరాజు, నూతి అంజి, గోపతి లింగయ్య, జుమ్మడి శేఖర్, పెద్దపల్లి సత్యనారాయణ, మల్లేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా బిజెపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సోన్, ఏప్రిల్ 6 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని సోన్, మాదాపూర్, న్యూ వెల్మల్, కడ్తాల్, గంజాల్ తదితర గ్రామాలలో శనివారం భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా ఉద్భవించి నేడు ప్రపంచానికే మార్గదర్శనం చేసే స్థాయికి వెళ్లిందని, ప్రతి ఇంటికి ఫలాలు అందే విధంగా బిజెపి పనిచేస్తుందని రెండు స్థానాల నుండి 400 స్థానాలకు చేరుకుందని, రానున్న రోజుల్లో జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ నేతృత్వంలో మూడవసారి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఆదిలాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి నగేష్ ను గెలిపించి నరేంద్ర మోడీ కి కానుకగా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com

ఆదివారం 07 ఏప్రిల్ 2024

## పశు సంపదను గాలికుంటు వ్యాధి నుండి రక్షించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



**మంచిర్యాల,06, సూర్య మేజర్ న్యూస్ :**

రైతులు, పశు పోషకులు తమ పశు సంపదను గాలికుంటు వ్యాధి నుండి రక్షించుకోవాలని, పశువులకు సకాలంలో టీకాలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా పశు సంవర్ధశాఖ సంయుక్త సంచాలకులు వై.రమేష్తో కలిసి జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం సంబంధిత గోడప్రతులు,కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి వలన తీవ్రమైన జ్వరం, పాడి పశువులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గడం, పునరుత్పత్తి, పని సామర్థ్యం తగ్గడం జరుగుతుందని, మార్చి, ఏప్రిల్,ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో ఎక్కువగా ఈ వ్యాధి వస్తుందని, 3 నెలలు పైబడిన అన్ని గోజాతి, గేదెజాతి పశువులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని తెలిపారు. టీకాలు సురక్షితమైనవని, టీకాలు వేసిన ప్రతి పశువుకు గుర్తింపు చెవిపోగు వేసి వివరాలను భారత్ పశుదాన్ యాప్లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. పశువుల పాకలను శుభ్రంగా ఉంచాలని, 4 నెలల వయస్సు దాటిన దూడలకు, పశువులకు, చూడి పశువులకు 6 నెలలకు ఒకసారి వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని, వ్యాధి సోకిన పశువులను వేరుచేసి పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో కడిగి నోటి పుండ్లకు బోరోగ్లిసరిన్ పూయాలని, వెంటనే సమీప పశువైద్యులను సంప్రదించి చికిత్స అందించాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్నఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను రైతులు, పశుపోషకులు సద్వినియోగం చేసుకొని తమ పశువులకు తప్పనిసరిగాటీకాలు ఇప్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సి సెక్షన్ పర్యవేక్షకులు సంతోష్, పశు సంవర్ధక శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు

## పాల్గొన్నారు.విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ముధోల్ ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండలం బోరేగాం గ్రామంలో శనివారం హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మహారాష్ట్రకు తరలిపోయిన ఏనుగు

**...ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...డిఎఫ్ ఓ నీరజ్ టిబ్రెవాల్**

**కాగజ్ నగర్, ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్ నగర్ ఫారెస్ట్ డివిజన్ పరిధిలోని ఆయా రేంజ్ లలో ఇటీవల వచ్చిన ఏనుగు మహారాష్ట్రకు వెళ్లిపోయినట్లు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అటు విశాఖ అధికారి నీరజ్ ఫిబ్రవరి వెల్లడించారు శనివారం కాగజ్నగర్ ఫారెస్ట్ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం మహారాష్ట్ర సరిహద్దు నుండి ఓ ఏనుగు కాగజ్ నగర్ ఫారెస్ట్ డివిజన్లో ప్రవేశించిందని, అనంతరం ఏనుగు దాడిలో ఇద్దరు రైతులు బలయ్యారని పేర్కొన్నారు. డివిజన్ లోని వన్య ప్రాణుల ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా



ఉండాలని సూచించారు.ఏనుగు సంచారం సమయంలో మరిన్ని దుర్ఘటనలు జరగకుండా పోలీస్, రెవెన్యూశాఖ ల అధికారుల తో పాటు మరి కొందరు సహకరించారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తిరిగి ఈ ప్రాంతంలో ఏనుగు ప్రవేశిస్తే దాని మూలంగా నష్టాలు జరగకుండా ఎదుర్కొవడానికి అటవీశాఖ అధికారులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఏనుగు దాడి లో మృతి చెందిన బాధిత కుటుంబాల కు ప్రభుత్వ పరంగా పరిహారం అందిస్తామని స్పష్టం చేశారు.

## కేంద్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

**- బీజేపీ పట్టణ అధ్యక్షుడు హరిగోపాల్**

**- ఘనంగా టిఫిన్ బైటక్ కార్యక్రమం**



**లక్షెట్టి పేట,సూర్య మేజర్ న్యూస్**

కేంద్రంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం వస్తుందని, నరేంద్ర మోదీ హాట్రిక్ పీఎం అవుతాడని బీజేపీ పట్టణ అధ్యక్షుడు వీరమల్ల హరిగోపాల్ పేర్కొన్నారు. శనివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ పార్టీ పిలుపుమేరకు మున్సిపాలిటీ పరిధిలో శక్తి కేంద్ర%శి%లో పలుచోట్ల జెండా ఎగరవేసి టిఫిన్ బయటక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒకటే అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విరమల్ల హరి గోపాలరావు, పట్టణ ఇన్చార్జి నరేష్ జైన్, మోట పలుకుల తిరుపతి, రామేష్ జైన్,ప్రధాన కార్యదర్శి రమణ, మోట పలుకుల సతీష్, సాయి సచిన్, ఉపాధ్యక్షులు వెంబడి వెంకటేష్, పరిపాల రమేష్, కోమాకుల రవి, బీసీ అధ్యక్షులు పాంచాల రమేష్, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మూల్యాంకనం విధుల్లో చేరిన 40 మంది స్పెషల్ అసిస్టెంట్లు

**నిర్మల్ ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని సెయింట్ థామస్ పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి మూల్యాంకనం విధులకు కేటాయించబడ్డ 62 మంది స్పెషల్ అసిస్టెంట్లు విధులకు గైర్హాజరు అవడంతో డీఈవో రవీందర్ రెడ్డి వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందుకున్న 40 మంది స్పెషల్ అసిస్టెంట్లు శనివారం విధుల్లో చేరినట్లు డీఈవో తెలిపారు. మిగతా 22 మంది షోకాజ్ నోటీస్లకు బదులిచ్చారని వారిపై విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

## త్రాగునీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి..ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలోని ప్రజలు త్రాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు పడకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని తాగునీటి బోర్వెల్స్, చేతిపంపుల పనితీరుపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీ నుండి నీటి సరఫరా కోరకు సమన్వయంతో ముందే కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు. బోర్ వెల్స్ చేతిపంపులు పనిచేయనట్లయితే త్వరితగతిన మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మిషన్ భగీరథలో ఏమైనా సమస్యలు ఎదురైతే ప్రత్యామ్నాయంగా అగ్రికల్చర్ బోర్ వెల్స్ ని వాడుకోవాలని, అదేవిధంగా పైప్ లైన్ లీకేజీ లను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా వేసవికాలం ప్రజలకు వడదెబ్బ తగలకుండా ప్రజలకు అవగాహన కలిగించేలా ప్రతి గ్రామపంచాయతీలో దప్పు చాటింపు వేయించాలని సూచించారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి బీరయ్య, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో టిఫిన్ బైటక్ (సద్దుల సమావేశం)

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్.**

భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ అధిష్ఠానం ఆదేశం మేరకు పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి ఆధ్వర్యంలో పార్టీ నేతల మధ్య సమన్వయం పెంపొందించేందుకు (టిఫిన్ బైటక్) సద్దుల సమావేశ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసేందుకు పట్టణంలోని 17, 8, 9 పోలింగ్ బూతులలో బిజెపి నాయకులు, కార్యకర్తలు అల్పాహారం భుజిస్తూ, పార్టీ స్థితిగతులపై ముచ్చటించారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో భాజపా పార్టీ గెలుపు దిశగా చేయవలసిన ప్రచారం తదితర అంశాలపై ఉమ్మడిగా చర్చించారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తల కష్టసుఖాల్లో ఎల్లవేళలా పాలుపంచుకుంటామని, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడతామని వారికి భరోసా కల్పించారు. నిర్వహించిన టిఫిన్ బైటక్ కార్యక్రమానికి పట్టణ సీనియర్ నాయకుడు మేకల రమేష్ ఇంచార్జ్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు తుపాకుల శ్రీనివాస్, కార్యదర్శులు ములుమూరి రమేష్, బైరి శ్రీనివాస్, రాం కిష్టయ్య, సీనియర్ నాయకులు రాంటెంకి దుర్గరాజ్, కొంతం రాజు, నాయకులు మల్లోజుల అభిలాష్, బూత్ నాయకులు పోతునూరి లలిత, సరిత, కమల, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అభిలాష హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు

**- దరఖాస్తుల ఆహ్వానం**

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్.**

ఉగాది పురస్కారాలు నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల కళాకారులు దరఖాస్తులు చేసుకోవాలని ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్ సరోజనమ్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభిలాష హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో క్రోధినామ సంవత్సరం పురస్కరించుకొని ఏప్రిల్ 25న హైదరాబాద్ రవీంద్రభారతిలో ఉగాది పురస్కారాలు నిర్వహిస్తున్నామని, వివిధ రంగాలలో ప్రావీణ్యం ఉన్న వ్యక్తులను గుర్తించి వారికి నంది అవార్డులు, ఇంటర్నేషనల్ ఎక్సలెంట్ ఫ్యామిలీ అవార్డులు, ఉగాది స్వర్ణ నంది అవార్డులు, సత్కరించు మహోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. కవులు, కళాకారులు, సంఘసంస్కర్తలు, సినీ, టీవీ కళాకారులు, దర్శకులు, నిర్మాతలు, స్టేజి ఆర్టిస్టులు, గాయనీ గాయకులు, సంగీత నృత్య కళాకారులు, వైద్యులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, ఫ్యాషన్ డిజైనర్లు, ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పలు ఇతర రంగాలలో గల విశిష్ట వ్యక్తులు తమ పూర్తి వివరాలతో దరఖాస్తులను అందజేయాలని కోరారు. దరఖాస్తులను ఏప్రిల్ 10 లోపు అందజేయాలని, మరిన్ని వివరాలు 9705313061, 6302908528 గల ఫోన్ నెంబర్లను సంప్రదించాలని వారు సూచించారు.